17 సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
బుధవారం | 20 డిసెంబర్ 2023 | పేజీలు 9

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని మంగళవారం ఏపీ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్‌కు టీటీడీ ఛైర్మన్ శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి. ధర్మారెడ్డి అహ్వానం చగా, అర్చక బృందం "ఇస్తికఫాల్" ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఎస్.అబ్దుల్ నజీర్‌కు వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్, ఈవో తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాన్ని అందించారు.



పొంచి వున్న

# పెను ప్రమాదం

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** మండలంలోని చావాలి లింగమ నాయుడు పల్లి పంచాయతీ, లక్ష్మీపురం గ్రామం,వినాయక గుడి ముందు వీధి నందు చివరి విద్యుత్ స్థంభం పక్కకు ఒరిగింది.సపోర్టింగ్ స్టే కమ్మి ఆధారంతో నిలబడి ఉందని, ఎప్పుడైనా తెగి పడే పరిస్థితి ఉందని,నేల పూర్తిగా తడిచేత మెత్త భారడంతో భయంగా స్థంభం నెలకొరిగే పరిస్థితి ఉందని,భయంగా ఉందని, ఎటువంటి ప్రమాదం జరగక మునుపే,దీనిపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి విద్యుత్ స్థంభంను,సరిగ్గా నిలబెట్టాలని సమీప గృహస్థులు, ప్రముఖ చిత్రకారుడు వెంకటకృష్ణ, విద్యుత్ శాఖ స్థానిక అధికారులను కోరారు.

శ్రీకాళహస్తి ఏడు గంగమ్మలు

# ఆలయం పునర్నిర్మాణం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం ఏడు గంగమ్మ దేవాలయం పునర్నిర్మాణ పనులను ఇంజనీరింగ్ శాఖ అధికారులు కలసి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించినారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్య క్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడు తూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధం దేవాలయమైన ఏడు గంగమ్మ దేవాలయం పునర్నిర్మాణకు 39 లక్షల నిధులతో టెండర్లు పిలవడం వర్క్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది జాతర కారణంగా పనులను నిలుపుదల చేయాల్సి వచ్చింది. జాతర వేడుకలు ముగింపు అయిపోయింది కారణంగా దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ మరియు కాంట్రాక్టర్లు కలిసి పునర్నిర్మాణ పనులను చేపట్టడం జరిగింది. పునర్నిర్మాణ పనులు కూడా వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులు మరియు కాంట్రా క్టర్ తెలియజేశారు. అదేవిధంగా ముందుగా ముఖ మండపంని నిర్మిస్తారు. అనంతరం సంక్రాంతి పండుగ తర్వాత మూలవిరాట్ కి బాలాలయం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. అనంతరం గర్భాలయాన్ని పునర్నిర్మాణ చేపడతారని అన్నారు.ముఖమండపం, అర్థమండపంని సంక్రాంతి లోపల నిర్మాణం పూర్తి చేస్తామని తెలియజేశారు. పునర్నిర్మాణ త్వరలోనే పూర్తి కుంభా భిషేకం నిర్వహిస్తామని తెలిపారు. దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏడు గంగమ్మల ఆలయ పునర్నిర్మాణ పనులకు మార్కింగ్ ఇవ్వ దం కూడా జరిగిందని తెలియజేశారు. కాంట్రాక్టర్లకు పునర్నిర్మాణ పనులకు ...2లో...

గేటు వసూలు చేస్తున్నారు

రసీదులు అడిగితే

# బెదిరిస్తున్నారు



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలో దినసరి కూరగాయలు,తోపుడు బండ్లు ,వ్యాపారస్తుల నుండి నామమాత్రపు ఫీజులతో గేటు వసూలు చేయడానికి గ్రామ పంచాయతీ టెండర్లు ఆహ్వానిస్తుంటారు.నిర్వాహకులు టెండర్ ...2లో...

నగరి ఎమ్మెల్యే స్థానంపై

# స్పందించిన మంత్రి ఆర్.కే.రోజా



**తిరుమల, మేజర్‌న్యూస్:** నగరిలో ఎవరికి సీటు ఇచ్చినా నేను జగనన్నకు ప్రాణం ఇస్తానని, నాకు ఎమ్మెల్యే సీటు లేదు అనే ప్రచారం కేవలం శునకానందం మాత్రమే అని ఏపీ మంత్రి ఆర్.కే.రోజా విమర్శించారు. ఇవాళ ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో ఏపి పర్యాటక శాఖా మంత్రి ఆర్.కే.రోజా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయ కుల మండపంలో వేద పండితులు వేద ...2లో...

22 నుంచి వైకుంఠ ద్వార దర్శనం

# ఉచిత టోకెన్ల జారీ

- టోకెన్ల కోటా పూర్తయ్యేవరకు మంజూరు

- 9 ప్రాంతాల్లోని కౌంటర్లను తనిఖీ చేసిన జేఈవో సదా భార్గవి



సర్వదర్శనం జారీ సిద్ధమైన క్యూ లైన్లు, వైకుంఠ దర్శనం టోకెన్లు జారీ చేసే కేంద్రాలను పరిశీలిస్తున్న జేఈవో సదా భార్గవి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన టోకెన్లు ఈనెల 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు మంజూరు చేస్తామని టీటీడీ జేఈవో సదా భార్గవి తెలిపారు. ఈ మేరకు మంగళవారం తిరుపతి నగర పరిధిలోని ...2లో...

శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు

- శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి



వైయస్సార్ పార్టీలో చేరుతున్న యువత యువకులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం16 వవార్డు కు చెందిన 100 మంది యువకులు, మహిళలు మంగళవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ,జగనన్న ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటూ ...2లో...

## 22 నుంచి వైకుంఠ ద్వార దర్శనం...





(మొదటిపేజీ తరువాయి)

వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లను ఆమె సందర్శించి తనిఖీ చేపట్టి మీడియాతో మాట్లాడారు. 23 నుండి జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి నగర పరిధిలోని 9 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 90 కౌంటర్ల ద్వారా సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు మంజూరు చేస్తున్నామన్నారు. తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, గోవిందరాజస్వామి సత్రాలు, భూదేవి కాంప్లెక్స్, రామచంద్ర పుష్కరిణి, ఇందిరా మైదానం, జీవకోన హైస్కూల్, బైరాగిపట్టెడలోని రామానాయుడు హైస్కూల్, ఎంఆర్ పల్లిలోని జడ్పి హైస్కూల్‌లో కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కౌంటర్లలో 4 లక్షలకు పైగా సర్వదర్శనం టోకెన్ల కోటా పూర్తయ్యేవరకు మంజూరు చేస్తామని వెల్లడించారు. కౌంటర్ల వద్ద ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేశామని, వివరించారు. సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కాకుండా ఐటీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తగినంతమంది సిబ్బందిని నియమించుకోవాలని సూచిం చారు. దర్శన టోకెన్లు ఉన్నవారిని మాత్రమే తిరుమలకు అనుమతిస్తామని, ఈ విషయా న్ని కౌంటర్ల వద్ద అనౌన్స్‌మెంట్ చేస్తామని చెప్పారు. అన్ని కౌంటర్ల వద్ద క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తామని, తద్వారా భక్తులు ఇతర ప్రాంతాల్లోని కౌంటర్లకు సులువుగా చేరుకో వడానికి వీలు కలుగుతుందని చెప్పారు. సర్వదర్శనం టోకెన్ల సమాచారం తెలుసుకుని ప్రణాళిక ప్రకారం తిరుమలకు వచ్చి స్వామివారి అనుగ్రహానికి పాత్రులుకావాలని కోరా రు. జేఈవో వెంట ఎస్ఈలు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, డెప్యూటీ ఈవోలు గోవింద రాజన్, సుబ్రమణ్యం, ఐటి జిఎం సందీప్, అదనపు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సునీల్‌కుమార్, ఎవిఎస్వో నారాయణ ఉన్నారు.

## శ్రీకాళహస్తి ఏడు గంగమ్మలు...

(మొదటిపేజీ తరువాయి)

వేగవంతంగా పూర్తి చేయాలనేసి తెలియజేశారు. ఇప్పటికే పనులు ఆలస్యం అయిందని వల్ల పునర్నిర్మాణ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అత్యంత సుందర శోభితంగా అమ్మవారి గర్భాలయము గోపురము ఉంటుందని అన్నారు. అదేవిధంగా భక్తులకు పొంగళ్ళు నిర్వహించడానికి ప్రత్యేకంగా రాతి పొయ్యలు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడిం చారు.ఏడు గంగమ్మ దేవాలయం ఆధ్యాత్మిక శోభతో తీర్చిదిద్దుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఈ వేణుగోపాల్ రెడ్డి, వర్క్ ఇన్స్పె క్టర్ సూర్య ప్రసాద్, సపతి కుమార్, కాంట్రాక్టర్ భాస్కర్ రెడ్డి, భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గేటు వసూలు చేస్తున్నారు...

(మొదటిపేజీ తరువాయి)

ఎత్తుకు న్నారు,గేటు వసూలు చేస్తున్నారు గాని వాటికి సంబందించిన రసీదులు మాత్రం ఇవ్వడం లేదని వ్యాపారస్తులు వాపోతున్నారు.ఎవరైనా వారపు సంతలో అంగడి పెడితే వందరూపాయలు సమర్పించుకోవాల్సిందే. ఎవరైనా వ్యాపారస్తులు నిర్వాహకులను గేటు చెల్లించిన తర్వాత రసీదులు అడిగితే నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తున్నట్లు వ్యాపారస్తులు చెప్తున్నారు. రుసుం చెల్లిస్తున్నప్పుడు వ్యాపారస్తులు రసీదులు అడిగే హక్కు లేదా? ఇది పూర్తిగా మానవహక్కుల ఉల్లంగణ కాదా? ఈ విషయమై న్యాయ సేవా ప్రజా పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ వెంటనే సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని లేని యడల ఈ విషయా న్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్తామని అన్నారు.

## నగరి ఎమ్మెల్యే స్థానంపై ...

(మొదటిపేజీ తరువాయి)

ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడుతూ. ప్రతి రోజు నగరి నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు వెళ్తూ, సంక్షేమ పథకాలను అందిస్తూ పల్లె నిద్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకొని తక్షణమే వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. అదేవిధంగా క్యాబినెట్ సమావేశంమైనా, పార్టీ కార్యక్రమాలైనా ఎప్పుడూ నేను ముందు ఉంటానని, పచ్చ మీడియా దిగజారుడు వార్తలు ప్రచారం చేస్తున్నాయని, ఆ అభ్యర్థులను టిడిపికి మళ్ళి చేద్దామని గోతికాడ గుంట నక్కల టిడిపి కాసుకుని కూర్చుందని, జగనన్నపై ప్రజల్లో ఎంత ప్రేమ ఉందో, అంతకు మూడింతలు పార్టీలో మా అందరికీ ప్రేమ ఉందని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడానికి 100% అందరూ కలిసిమెలిసి పని చేస్తామన్నారు. సర్వేల ద్వారా చర్చ జరిపి నిర్ణయం కూడా తీసుకున్నారని, ప్రజల వద్ద జగనన్నకు వ్యతిరేకత లేదని, ప్రజలకు అందుబాటులో లేక సీట్లు లేకపోతే వేరొక పదవి ఇచ్చేలా సీఎం జగన్ చూస్తున్నారని, నగిరిలో సీటు రోజాకు లేకుంటే రాధాకృష్ణ నిల్చుంటాడా..? లేక రామోజీరావు నిల్చుంటాడా అంటూ ఆమె ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఒక్కచోట నిలబడటానికి భయపడుతున్నారని, అందుబాటులో ఉన్నాం కాబట్టే రెండు సార్లు ఎమ్మెల్యే, మంత్రులు అయ్యాం మని, 175 సీట్లకి 175 పక్కాగా వైసిపి గెలుపు సాధిస్తుందని, నగరిలో ఎవరికి ఇచ్చినా నేను జగన్ అన్నకు ప్రాణం ఇస్తానని, నాకు ఎమ్మెల్యే సీటు లేదు అనే ప్రచారం కేవలం శునకానందం మాత్రమేనని ఏపి పర్యాటక శాఖ మంత్రి ఆర్.కే.రోజా తెలియజేశారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొని వీఆర్వోకు గాయాలు



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని రొంపిచెర్ల వీఆర్వో వెంకటరమణ గాయపడిన సంఘటన మండలంలోని చెంచమరెడ్డిగారి పల్లి గ్రామపంచాయతీ, బుసిరెడ్డిగారి పల్లె సమీపంలో మంగళవారం జరిగింది. రొంపిచెర్ల వీఆర్వోగా పనిచేస్తున్న వెంకటరమణ పీలేరు నుంచి ద్విచక్ర వాహనంలో రొంపిచెర్లకు వస్తుండగా బుసిరెడ్డిగారి పల్లి సమీపంలో మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో వీఆర్వో గాయ పడ్డారు. దీంతో చికిత్స కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనంలో వున్న గర్భవతి కూడా గాయపడింది.

## శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్...

(మొదటిపేజీ తరువాయి)

ప్రజా సంక్షేమ పథకాలు తీసుకువచ్చి కుల మతాలకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుండడం పట్ల ఆకర్షితులై నేడు వైకాపా పార్టీలో చేరడం జరిగిందని. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అనునిత్యం ప్రజలకు సేవ చేస్తుండడం, ప్రతి ఒక్కరిని తన కుటుంబ సభ్యులు లాగా వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి న్యాయం చేయడం.అలాగే గత 30 సంవత్సరాలు జరగని అభివృద్ధి నేడు జరగడంతో వారికి తోడుగా నిలవడం కోసం పార్టీలో చేరినామని రానున్న ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని అఖండ మెజారిటీతో మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుం టామని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారు సాదిక్ భాషా, అబ్దుల్ గఫూర్, జిహెూని, వంశీ, ఖాదర్, షాకీర్, సమీర్, వహీద్, సలీం, మునీంద్ర, సుబ్రహ్మణ్యం, గురవయ్య, వెంకటరత్నం, మీర్జావలి, వంశీ, హరీష్, ఆజాద్, యోగి, సలాం, తరుణ్ ముస్తఫా, సుబ్రహ్మణ్యం, సుహేల్, సుమన్ ,హరి, మల్లికా, ఫాతిమాబి, ఖాదర్ బి, మస్తానమ్మ, అబ్దుల్ రజాక్, చిలక రమేష్, రావి రెడ్డి, షాహుల్, నజీర్, బచిమా, షాహిన్, సుల్తానా, మిర్జం, జిలాని భాష,షేక్ అబ్దుల్, నజీర్ ,సురేంద్ర, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,తోట్టంబేడు మండల ఇన్చార్జి ఉన్నం వాసు నాయుడు,బోర్డు మెంబర్ భాస్కర్, 16వ వార్డు ఇన్చార్జ్ ఫజల్, జిమ్ కరిముల్లా, కోవి చంద్రయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అకట్టుకున్న సాంఘిక, పౌరాణిక పద్యనాటకాలు





**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

ఎస్ఆర్ నాట్య కళాపరిషత్ 60వ వార్షిక కళోత్సవాల్లో భాగంగా మహతి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నాటక, నృత్య పోటీలలో రెండవ రోజైన మంగళవారం ప్రదర్శించిన సాంఘిక, పౌరాణిక పద్యనాటకాలు, నృత్యోత్సవాలు, ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా ఉదయం నిర్వహించిన నృత్య పోటీలలో వివిధప్రాంతాలకు చెందిన కళాకారులు పాల్గొని తమదైన శైలిలలో శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో తమ ప్రతిభా పాటవాలను చాటుకున్నారు. అనంతరం సాయంత్రం అనకాపల్లి సంఘమిత్ర ఆర్ట్ థియేటర్ వారు ప్రదర్శించిన దానానికి దారులెన్నో సాంఘిక నాటిక ప్రేక్షకులను అలరింపజేసింది. అనంతరం శ్రీసాయి సంతోషి నాట్య మండలి సురభివారు ప్రదర్శించిన శ్రీకృష్ణలీలలు పద్యనాటకం పౌరాణిక గొప్పతనాన్ని చాటింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు జననంతో మొదలై మేనమామ కంసుని సంహరించడంతో నాటకం పరిసమాప్తమైంది. నాటకంలో ప్రతి సన్నివేశానికి తగ్గట్టుగా అద్భుత రీతిలో సెట్టింగ్స్ మధ్య చక్కటి హావభావాలతో వినసొంపైన పద్యరాగాలవనతో కళాకారులు నాటకాన్ని ప్రదర్శించి సభికులను మైమరిపించారు. ఈ సందర్భంగా కళాకారులను జ్ఞాపికలు, పారితోషికంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి టీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ నేత చీర్ల కిరణ్, కళాకారుడు అమూరి సుబ్రమణ్యం, ఆలిండియా రేడియో రిటైర్డ్ డైరెక్టర్ ఆకుల మల్లేశ్వరరావు, రంగస్థలి ఛైర్మన్ గండాల గోపినాథ్ రెడ్డి అతిధులుగా హాజరై కళాకారులను సత్కిరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ నాట్య కళాపరిషత్ అధ్యక్షుడు కోనేటి సుబ్బరాజు, కళాకారులను కోటేశ్వరరావు, రాధాకృష్ణ, సిద్దేంద్ర శర్మ, కె.కేశవులురెడ్డి పాల్గొన్నారు. కాగా బుధవారం సాయంత్రం 4.30 గంటలకు థింక్, విముక్తి సాంఘిక నాటిక, అనంతరం ఘంటసాల పద్యనాటక ప్రదర్శన నిర్వహిస్తారు.

# మహిళా వర్సిటీలో సహకార ఇంటరాక్టివ్ సమావేశం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డబ్ల్యుబిఐఎఫ్‌లో జాతీయ, అంతర్జాతీయ శాస్త్రవేత్తలతో సహకార ఇంటరాక్టివ్ సమావేశాన్ని నిర్వహించినట్లు మహిళా వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ కు చెందిన ఆస్పైర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రెడ్డన్న, డాక్టర్ చెల్లు ఎస్ చెట్టి, రీజెంట్స్ విశిష్ట ప్రొఫెసర్ ఆఫ్ సవన్నా స్టేట్ యూనివర్సిటీ, యూఎస్ఏ, ప్రొఫెసర్ భాస్కర్ మాజీ రెక్టార్ ప్రొఫెసర్ డిసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విసి భారతి మాట్లాడుతూ ప్రాయోజిత మహిళా బయోటెక్ ఇంక్యుబేషన్ సదుపాయం, డిఎస్‌టి ప్రాయోజిత టిబిఐ, డిఎస్ఐఆర్ ప్రాయోజిత టిఓసిఐసి క్యాంపస్‌లోని ఇతర కేంద్రాల వంటి ఆవిష్కరణ కేంద్రాల ద్వారా ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఒక గమనికను రూపొందించామన్నారు. మహిళా బయోటెక్ ఇంక్యుబేషన్ ఫెసిలిటీలో ఏర్పాటు చేసిన అధునాతన మౌలిక సదుపాయాలను అభినందిస్తూ, ప్రొఫెసర్ రెడ్డన్న డా. సి.ఎస్. చెట్టి ఈ ప్రాంతంలో ఆవిష్కరణలు వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి తిరుపతి కోహోర్ట్‌ను స్థాపించడానికి వారి మార్గదర్శకత్వం మద్దతును హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ కళారాణి తన ప్రదర్శన ద్వారా స్టార్టప్‌లు అభివృద్ధి చేసిన వినూత్న ఉత్పత్తులను తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్, డాక్టర్ శిల్పానయుని పాల్గొన్నారు.

## కారుతో సహా భారీగా కర్ణాటక మద్యం సీజ్



**కుప్పం, మేజర్ న్యూస్:** గుడిపల్లి మండలం పొగురుపల్లి క్రాస్ వద్ద ఎస్ ఈ బీ అధికారులు మంగళవారం వాహనాలు తనిఖీలు చేపట్టారు. కర్నాటక మద్యం తరలిస్తున్న కారును సీజ్ చేసి 1632 కర్నాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఈ బీ సిఐ కిషోర్ కుమార్ తెలియచేశారు. కర్నాటక మద్యం తరలిస్తున్న ఇద్దరిపై కేసులు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు ఆయన వెల్లడించారు. కర్నాటక మద్యం అక్రమ రవాణాపై నిఘా ఏర్పాటు చేశామన్నారు.

## నేటి నుంచి రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలు

**- జిల్లా జట్టు సభ్యులను అభినందించిన రాజేష్, భానుప్రకాష్ రెడ్డి**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నేటి నుంచి విజయవాడ వేదికగా ప్రారంభం కానున్న రాష్ట్రస్థాయి త్రోబాల్ ఛాంపియన్ షిప్ జూనియర్ పోటీలకు జిల్లా జట్టు సభ్యులు పాల్గొంటున్నారని, రాష్ట్ర స్థాయిలో జరిగే త్రో బాల్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్టు సభ్యులను మంగళవారం జెన్ అకాడమీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రాజేష్, భాను ప్రకాష్ రెడ్డిలు అభినందించారు. ఈనెల 14న జిల్లా త్రో బాల్ జట్టు ఎంపిక క్రీం బ్రిడ్జి స్కూల్లో నిర్వహించారు. వీరికి కేంబ్రిడ్జ్ స్కూల్ లోని పియిటి మురళి ఆద్వర్యంలో క్యాంప్ నిర్వహణకు అనుమతిచ్చిన కేంబ్రిడ్జ్ స్కుల్ కరస్పాండెంట్ కల్పన రెడ్డి, ప్రదానోపాద్యాయురాలు వసుబాలలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు జెన్ అకాడమి ద్వారా ఉచిత శిక్షణను జెన్ అకాడమీ అధ్యక్షులు అందించారని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి చినేపల్లి కిరణ్ కుమార్ తెలిపారు. సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు బయలుదేరిన జట్టు సభ్యులను జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కార్యదర్శి శ్రీధర్ లు జట్టుకు అభినందనలు తెలిపారు. త్రో బాల్ పోటీలలో విజేతలుగా నిలిచి జిల్లాకి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జట్ల కు కోచ్ కిరణ్, పియిటి మురళి, మేనేజర్లు పియిటి విశ్వానాద్, సురక్షలు పాల్గొన్నారు.

**రాష్ట్ర త్రో బాల్ జట్టు సభ్యులు......**

రాష్ట్రస్థాయి త్రోబల్ జట్టులో పాల్గొంటున్న బాలికలు మోక్షిత, రజియా, వరలక్ష్మి, నక్షత్ర, నిక్కత్, తన్వి, శశిరేఖ, యషిత, దివ్యశ్రీ, బిందుశ్రీ, భువనేశ్వరి, వైష్ణవి, శాన్విత ఉన్నారు. బాలురు : నిశ్చల్, అబ్దుల్ అజీజ్, ఆతీఫ్, ఆసీఫ్, జీవన్, ప్రవీణ్ కుమార్, చరణ్, చరితార్ద్, జగదీష్, సౌర్యప్రతాప్ రెడ్డి, తేజ, రోహిత్, వినయ్ ఉన్నారు.

## గ్రీన్ చానల్ సౌజన్యంతో ప్రత్యేక విమానంలో వైజాగ్ నుండి తిరుపతికి గుండె



**రేణిగుంట మేజర్ న్యూస్:** గ్రీన్ చానల్ ద్వారా టిటిడి చిన్నపిల్లల హస్పిటల్ కు గుండెను తీసుకొచ్చారు. మంగళవారం శ్రీకాకుళం నుంచి వైజాగ్ వరకు హెలికాప్టర్ ద్వారా వైజాగ్ నుంచి తిరుపతికి ప్రత్యేక విమానంలో రేణిగుంట అంతర్జాతీయ విమ్నాశ్రయనికి గుండేను తీసుకొచ్చి అనంతరం రోడ్డు మార్గాన తిరుపతి పద్మావతి హృదాలయం హాస్పటల్ కి తరలించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మహన్ రెడ్డి సియం జగన్ ఆదేశాలు తో గుండే తరలింపుకు ప్రత్యేక విమానంలో రేణిగుంటకి తీసుకొచ్చారు.

## బైరెడ్డిపల్లి విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద

# ఎనర్జీ ఆసిస్టెంట్లు నల్ల బ్యాడ్జులతో నిరసన

**- నాలుగు సంవత్సరాలుగా గుర్తింపు లేని ఉద్యోగం - సచివాలయ, విద్యుత్ శాఖ రెండు కార్యాలయాల్లో వృత్తి చాకిరీ - 26 లోపు సమస్య పరిష్కరించకపోతే సమ్మెలు ఉద్రిక్తం - వృత్తిలో సుమారు 300 మంది శరీరాలు కాలిపోయి, అంగవైకల్యం చెందిన కనికరం చూపని ప్రభుత్వం - ఏ ఇ, డి ఇ అధికారులకు నెలకొన్న సమస్య మొర పెట్టుకొన్న ఫలితం శూన్యం**

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద మంగళవారం 12 గంటల ప్రాంతంలో స్థానిక మండల ఎనర్జీ ఆసిస్టెంట్‌లు నల్ల బ్యాడ్జులతో 4 సంవత్సరాలుగా నెలకొన్న సమస్యలు పట్ల నిరసన వ్యక్తం చేశారు. మా హక్కులును మాకు కల్పించండని మొర పెట్టుకొన్న ఉన్నతా దికారులే మూలన కూర్చుంటే ఎవరికి చెప్పుకోవాలని హెద్దేవా చేశారు. ఎనర్జీ సెక్రటరీ గ్రేడ్ -2 లను గ్రామ వార్డు సచివాలయ కేంద్రంగా నియమించారు కాబట్టి,అదే దిశలో మమ్మల్ని కొనసాగించండి. సచివాలయంలో ను, విద్యుత్ శాఖలోను రెండు కార్యాలయాల పరిధిలో నెలకొన్న సమస్యలను అధికమించండం ఎలా సాధ్యమగును....అప్పటికి ఉన్నత అధికారుల గౌరవం మేరకు రెండు పడవల ప్రయాణం చేస్తూ, వృత్తిని కొనసాగిస్తున్నాం. చాలా కష్టంగా ఉన్నది. దయ ఉంచి మమ్మల్ని ఏదో ఒక కార్యాలయానికి కట్ట బెట్టి ఆ పరిధిలో విధులు నిర్వహించుకొనేలా చూడాలన్నారు. రెండు శాఖల్లో ఉన్న సమస్యలను అధికమించేందుకు మాకు వస్తున్న జీతం పెట్రోల్ కి సరిపోతున్నది.కిలోమీటర్ల మేర వెళ్లి సమస్యలను అధికమించాలంటే ఇబ్బందిగా ఉన్నదని వేడుకొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లయ్ అసోసియేషన్ చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్ కె.రామకృష్ణ, జనరల్ సెక్రెటరీ నరేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవ్ నాయక్ మాట్లాడుతూ పండుగ పర్వదినాలు, ఆదివారము, రెండవ శనివారం ప్రభుత్వ సెలవు దినములలో సైతం పనిచేస్తూ ప్రభుత్వానికి ఇటు విద్యుత్ సంస్థకు మంచి పేరు తీస్తున్నాం. క్రింది స్థాయి విద్యుత్ ఉద్యోగులు చేసే ప్రతి పనిని ఎనర్జీ అసిస్టెంట్ సెక్రటరీలతోనే పనిచేస్తూ అధికమైన పని భారాన్ని మోపుతున్నారు. ఒక్కో ఎనర్జీ అసిస్టెంట్ సెక్రటరీ ప్రతిరోజు సచివాలయం నుండి 10 నుండి 20 కిలోమీటర్లు ఆఫీసులకు అక్కడి నుండి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఆదేశాల మేరకు వారి పరిధిలోగల విద్యుత్ సంబంధించిన ప్రతి పనిని దాదాపు 20 కిలోమీటర్లు పైబడి ప్రతి ఎనర్జీ అసిస్టెంట్ సెక్రటరీ ప్రయాణించాల్సి ఉండడంతో సగం జీతం పైబడి పెట్రోల్ కొరకే ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. విద్యుత్ ఉద్యోగులకు ఇచ్చే అలవెన్స్ లకు మాత్రం మేము అర్హులు కాము కానీ విద్యుత్తు సంస్థలో వినియోగదారులకు సకాలంలో సేవలు అందించకపోతే ఎనర్జీ అసిస్టెంట్లు, సెక్రటరీ జీతాలలో కోతలకు మాత్రం అర్హులం అవుతున్నామన్నారు. అదేవిధంగా ఎనర్జీ అసిస్టెంట్, సెక్రటరీలకు ఎలాంటి సంబంధం లేని పనులను సైతం క్రింది స్థాయి విద్యుత్ ఉద్యోగుల బెదిరింపు దొరనితో మానసికంగా ఒత్తిడికి గురి చేయడంతో ఇప్పటివరకు విద్యుత్ ప్రమాదాలలో దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 130 మందికి పైబడి ఎనర్జీ అసిస్టెంట్లు, సెక్రెటరీలో ప్రాణాలను కోల్పోయారు. మరో 300 మంది పైబడి విద్యుత్ ప్రమాదాలలో శరీరం కాలిపోవడం, అంగవైకల్యం చెందడం వంటివి జరిగింది. కావున ఇది ఇలాగే కొనసాగితే మరేంతో మంది అమాయకపు ఎనర్జీ అసిస్టెంట్లు, సెక్రెటరీలో ప్రాణాలను కోల్పోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతాయి అంతేకాకుండా ఫీల్డ్ లో ప్రజలకు, జంతువులకు ఎలాంటి ప్రమాదం జరిగినా ఎనర్జీ అసిస్టెంట్ టు సెక్రటరీలను సస్పెండ్ చేస్తూ చేతులు దులుపుకుంటు



న్నారు. దయచేసి ప్రభుత్వం ఇకనైనా మాపై దయ కలిగి ప్రొబుషన్ డిక్లరేషన్ జి ఎస్ డబ్ల్యూ ఎస్ ద్వారానే చేసి ఎస్ఆర్ ను ఓపెన్ చేయవలెను. సచివాలయాల ఉద్యోగులు మాదరి గానే 010 ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలి. గ్రామ వార్డు సచివాలయ చార్ట్ ను అనుసరించే విధంగా ఆదేశాలు ఇచ్చి ఎనర్జీ అసిస్టెంట్లు సెక్రటరీలను సచివాలయాల ఉద్యోగాలుగా గుర్తించాలి. ఈరోజుటి వరకు అమలు కానీ సి ఎల్ , ఈఎల్, మెడికల్ ఇతర సెలవులను వారు సచివాలయ ఉద్యోగులకు 25/09/2020 నుండి అమలు చేస్తున్నారు. అదేవిధంగా అమలు చేయాలన్నారు. కేటాయించిన సచివాలయ పరిధిలోనే పనిచేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఈ హెచ్ ఎస్ హెల్త్ కార్డులను మంజూరు చేయాలన్నారు .ఈ పిఎఫ్ కాకుండా సచివాలయ ఉద్యోగుల మాదిరిగానే జిపిఎస్ అమలుపరచాలి అన్నారు .విద్యుత్ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆర్ రాజీవ్ గాంధీ, ఇ. భాస్కర్, ఆర్. నరసింహులు, కె. సోమశేఖర్, బి. రమేష్, కె. చలపతి, కె.దొరస్వామి, కె. మునిరాజు, కె. రెడ్డప్ప, ఎం. మహేష్, జి. శ్రీకాంత్, ఎం. అరుణ్, ఆర్ .గణేష్, ఎస్. కృష్ణమూర్తి, ఎం.అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించిన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్**

మండలంలోని రాయలచెరువు సమీపంలో ఉన్న శ్రీ శక్తి పీఠాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మంగళవారం సాయంత్రం సందర్శించారు ఈ క్రమంలోనే అర్చకులు పీటం లోని శ్రీ ముత్యాలమ్మ, శ్రీ మరకత శక్తి కాళికాదేవి, శ్రీ కుష్మాడదేవి తో పాటు దర్శించుకున్నారు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి చేత ప్రసాదలను అందించారు అలాగే కొట్టాలని పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి స్థానిక పీఠాధిపతి రమ్యానంద భారతి స్వామి నుంచి ఆశీర్వాదాలు పొందారు అనంతరం పీఠం విశిష్టతను అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో పేటియం కార్యదర్శి శ్రీకాంత్ కార్య నిర్వహణ అధికారి వేణుగోపాల్ ప్రతినిధి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## ఉమ్మడిగా వైసీపీని ఓడించడమే లక్ష్యం

**:జనసేన ఇంచార్జి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న**

**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో, కార్వేటినగరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యనేతల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో ఉన్న ముఖ్య నేతలతో త్వరలో పవన్ కళ్యాణ్ ను కలవనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. గత ఎనిమిదిన్నర సంవత్సరాలుగా పార్టీకి అందించినటు వంటి సేవలు, పార్టీ ఆదేశించిన కార్యక్రమాలు, ప్రజల పక్షాన చేసిన పోరాటాలు, ప్రస్తుతం చేస్తున్నటువంటి కార్యక్రమాలు వివరాలతో పాటు , భూత భవిష్యత్తు వర్తమాన ప్రణాళికను క్షుణ్ణంగా పవన్ కళ్యాణ్ కు వివరించనున్నట్లు తెలియజేశారు. భవిష్యత్తులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంకా ప్రబలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేటువంటి ప్రణాళికను, అదేవిధంగా



జనం కోసం జనసేన కార్యక్రమాన్ని, వినూత్రమైనటువంటి సేవా కార్యక్రమాలతో ప్రజల మనసులో స్థానం సంపాదించడమే ధ్యేయంగా, విముక్తి ఆంధ్రప్రదేశ్కు కట్టబడి ఉన్న పవన్ కళ్యాణ్ చంద్రబాబులు నాయకత్వాన్ని బలపరిచి, నియోజకవర్గంలో కూడా వారి అడుగుజాడల్లో నడుస్తూ, ఉమ్మడిగా వైసీపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. మా ముందున్న కర్తవ్యం జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, భవిష్యత్తు గ్యారంటీలోని ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించడం, జనసేన తెలుగుదేశం సంయుక్తంగా ఉపముఖ్యమంత్రి నారాయణస్వామిని, లేదా ఇంకెవరు నిలబడ్డా వారిని ఇంటికి పరిమితం చేసే విధంగా ముందుకెళ్లడమే మా ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల ఉపాధ్యక్షులు విజయ్, కార్వేటి నగర్ మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, చిత్తూరు జిల్లా కార్యక్రమ కమిటీ సభ్యులు భానుచంద్రారెడ్డి, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కార్వేటి నగర్ మండల ప్రధాన కార్యదర్శి దేవా, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, పెనుమూరు మండల అధ్యక్షులు శ్రీనివాసులు, జీడీ నెల్లూరు మండల బూత్ కన్వీనర్ తులసి రామ్, నియోజకవర్గ కార్యదర్శి లోకేష్, ఎంఎంవిలాసం పంచాయతీ అధ్యక్షులు రుద్ర, కొట్టార్వేడు పంచాయతీ అధ్యక్షులు వినోద్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, వెదురుకుప్ప మండల యువజన అధ్యక్షులు సతీష్, వెదురుకుప్పం మండల ఉపాధ్యక్షులు గోపతి మునిరత్నం శెట్టి .

## మృతుల కుటంబాలకు ఆర్థిక సహాయం





**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మునిసిపాలిటీ 9వ వార్డు మోడల్ కాలనీ నందు 3 రోజుల ముందు ఒక వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందడ జరిగింది. మంగళవారం అలగమ్మ అనే వృద్ధురాలు మరణించడంతో వీరి ఇరువురి కుటుంబాలకు గౌరవ ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో ఆ కుటుంబాలకు హార్దిక సహాయాన్ని వైస్ చైర్మన్ ఎస్.డీ హఫీజ్ చేతులమీదుగా అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## కాణిపాకం వినాయకునికి రూ 3లక్షలు విరాళం



కాణిపాకం వరసిద్ధుని కి రూ:3,లక్షలు విరాళం అందజేస్తున్న విరాళ దాత యం. మనోజ్ కుమార్

**ఐరాల, (మేజర్ న్యూస్) :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి గోసంరక్షణ ట్రస్టకి 2,00,0 16 రూపాయాలు,స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కి1,00,016 రూపాయలు చొప్పున మొత్తం 3,00,032 రూపాయలను ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి చేతుల మీదకు హైదరాబాద్ నిజాం పేట్ కు చెందిన యం.మనోజ్ కుమార్ ,కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం విరాళంగా అందజేశారు. ఈ విరాళా దాతలకు. ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్,అర్చకులు బాల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## హారతులు పట్టి.. ఆత్మీయతను పంచి

**- కుంట్రపాకంలో రెండవ రోజు చెవిరెడ్డి లక్ష్మీ పర్యటన**

**తిరుపతి రూరల్, మేజర్న్యూస్:**
చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును వివరిస్తూ.. ఇంకా చేయాల్సిన పనులను తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ చేపట్టిన గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తిరుపతి రూరల్ మండలం కుంట్రపాకం పంచాయతీ పరిధిలో రెండవ రోజైన మంగళవారం గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. గత ఎన్నికల్లో తన భర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్ల చూపిన ఆదరణకు కట్టుబడి నిరంతరం ప్రజల అవసరాలు తీర్చుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందజేశారని వివరించారు. వచ్చే ఎన్నికల్లో తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేయగా జనం నుంచి సానుకూలత వ్యక్తమైంది. కరోనా సమయంలో చేసిన మేలును తలుచుకున్న కొంత మంది మహిళలు, వయోవృద్ధులు తప్పకుండా చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకుంటామని మాట ఇచ్చారు. యువకుడు, చదువుకున్న వ్యక్తి, పెద్దల పట్ల గౌరవం కలిగిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజా జీవితంలోకి వచ్చినందున అతన్ని అక్కున చేర్చుకుని ఆదరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎనిమిదవ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

**- నిరసనలతో హెూరెత్తిస్తున్న అంగన్వాడీ లు - అంగన్వాడీలకు సంఘీభావం తెలిపిన జనసేన నాయకులు**

**చంద్రగిరి మేజర్ న్యూస్:**
తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మె ఎనిమిదవ రోజుకు చేరింది. అంగన్వాడీలు నిరసనలతో ప్రభుత్వానికి కాక పుట్టిస్తున్నారు. అంగన్వాడీలకు పలు రాజకీయ పార్టీల మద్దతు లభిస్తుంది. మంగళవారం చంద్రగిరి సిడిపిఓ కార్యాలయం వద్ద అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వాణిశ్రీ,ప్రియదర్శిని,నాగరాజ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

**- అంగన్వాడీలకు పూర్తి మద్దతు ఇచ్చిన జనసేన**

చంద్రగిరిలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు జనసేన పార్టీ సంఘీభావం తెలియజేసింది. వారి న్యాయమైన కోర్కెలు తీర్చాలని ఇన్చార్జి దేవర మనోహర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఒకరోజు నిరాహారదీక్ష కు దిగుతానని హెచ్చరించారు.



చంద్రగిరిలో అంగన్వాడీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె కు జనసేన పార్టీ మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమానికి హాజరైన జనసేన ఇంచార్జి దేవర మనోహర్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికులకు, హెల్పర్లకు కనీస వేతనం 26 వేలరూపాయలు ఇవ్వాలని, గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటీని మన రాష్ట్రంలోనూ అమలు చేయాలని, మినీ సెంటర్లన్నింటినీ మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలకు పెంచాలన్నారు. అలాగే ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధనలు రూపొందించి, రాజకీయ జోక్యం అరికట్టాలన్నారు. ప్రమోషన్ వయస్సు 50 సంవత్సరాలకి పెంచి సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ లపై ప్రభుత్వం వెంటనే స్పందించి వాటికీ పరిస్కారం చూపాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీల ప్రతీ సమస్యను పవన్ కళ్యాణ్ కు తెలియజేసి, ప్రభుత్వం పై ఒత్తిడి చేసి సాధించుకొనేలా, లేదా సరికొత్త ప్రజా ప్రభుత్వంలో సముచితమైన నిర్ణయం తీసుకొని, చక్కని పరిష్కారం చూపడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## వైభవంగా గంగ జాతర





**కార్వేటినగరం (మేజర్ న్యూస్)**
కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ గంగ జాతర వేడుకల్లో భాగంగా ఉదయం అమ్మవారికి అభిషేకం పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి జంతుబలులను ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ దేవత బంగారం ఆలయం వద్ద యువకులు, గ్రామస్తులు, శక్తి వేషం, తోటి వేషం, మధుర వేషం, రాక్షస వేషం, ధరించి గ్రామంలో సందడి నిర్వహించారు. అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు, భక్తులుకర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదానం అంబులు పోశారు. ఆలయం లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ప్రతి వీధిలోను వేపాకు తోరణాలు కట్టారు. చెన్నై, కర్ణాటక తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుంచి భక్తుల అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, సీఐ సత్యబాబు ఎస్ఐ దస్తగిరి ఎటువంటి సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి పక్కాగా ఏర్పాట్లు

**- నగర కమిషనర్ డా. జె అరుణ**

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహించాల్సిన "ఆడుదాం - ఆంధ్ర" కార్యక్రమానికి పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని నగర కమిషనర్ డా. జె అరుణ అడ్మిన్ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం నగరపాలక కార్యాలయంలో "ఆడదాం - ఆంధ్ర" కార్యక్రమం నిర్వహణ, ఆస్తిపన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఆడుదాం -ఆంధ్ర నిర్వహణకు సంబంధించి వార్డు స్థాయిలో రిజిస్ట్రేషన్ వేగంగా పూర్తి చేయాలన్నారు. టీముల ఏర్పాటు, మైదానాలను సిద్ధం చేసే పనులను వేగవంతం చేయాలన్నారు. నగరపాలక పరిధిలో ఆస్తిపన్ను వసూలను మరింత వేగవంతం చేయాలని, దీర్ఘకాలిక, మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోజువారి లక్ష్యాలను నిర్దేశించుకుని వరకు పనులు వసూలు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సీఎంఎం గోపి, అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తున్న నగర కమిషనర్ డా. జె అరుణ

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో తిరుపతికి చెందిన అఖిల్ రాయల్ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శనివారం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యా విధానాలు కు వ్యతిరేకంగా ఉద్యమించాలి

**: ఎస్ఎఫ్ఐ పిలుపు**



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**
విద్యారంగాని వినాశకర వైపు తీసుకెళ్తూ పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు విద్యను దూరం చేస్తున్న కేంద్ర రాష్ట్ర విధానాలని విద్యార్థి లోకం అంతటా ముక్తకంఠం తో అడ్డుకొని, అందరికీ విద్యా అందే విదంగా పోరాడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభ లు మంగళవారం ఘనంగా యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రం లో జరిగాయి. ఈ మహాసభ కు జిల్లా వ్యాప్తంగా విద్యార్థి ప్రతినిధులు హాజరైయ్యారు. ప్రారంభ సభలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరు నిరంకుషంగ వ్యవహారుస్తుందన్నారు. ఈ విధానం వల్ల విద్యా రంగంలో బడ్జెట్ ను పెంచి అందరికీ విద్యా అందేలా కృషి జరగడం లేదని, మరింత విద్యను బడుగులకు దూరం చేసే విదంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ప్రభుత్వం చేయని విధంగా వింత పోకోడలతో రాష్ట్రంలో నూతన విద్యా విధానం అమలు చేసి వేల ప్రభుత్వ పాఠశాల లను మూసి వేసి లక్షల మంది పిల్లల విద్యను దూరం చేసిందని వాపోయారు. యూనివర్సిటీ లలో స్వయంప్రతిపత్తి గా కొనసాగాల్సిన విద్యను రాజకీయ పార్టీల నిలయాలుగా మరి బ్రష్టు పట్టించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే చెందుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘాం నేత వందవాసి నాగరాజు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం రోజు రోజుకి కనుమరుగు అవుతుందని, రాజ్యాంగ సూత్రాలు అన్ని కూడా మార్చేస్తున్నటి పరిస్థితులలో విద్యార్థి లోకం భారత రాజ్యాంగం పరిరక్షణ కు, సామజిక న్యాయం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యక్రమాల రిపోర్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ్ కృష్ణ ప్రవేశ పెట్టారు. ఈ మహాసభ లలో ఐలు నాయకులు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు రవి, ఉపాధ్యక్షులు అక్బర్, అశోక్, హరిత సహాయ కార్యదర్శి లు హరి, తేజ, నాయకులు రవి, ప్రసాద్, పవన్ పాల్గొన్నారు.

## అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో పనిచేసిన సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని
# గ్రామ దేవత వద్ద నిరసన



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయం వద్ద ఓం శక్తి దుస్తులు ధరించి ఆలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ కార్యదర్శి మమత మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికులకు, హెల్పర్లకు కనీస వేతనం 26 వేలరూపాయలు ఇవ్వాలని, గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటీని మన రాష్ట్రంలోనూ అమలు చేయాలని, మినీ సెంటర్లన్నింటినీ మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలకు పెంచాలన్నారు. అలాగే ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధనలు రూపొందించి, రాజకీయ జోక్యం అరికట్టాలన్నారు. ప్రమోషన్ వయస్సు 50 సంవత్సరాలకి పెంచి సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ లపై ప్రభుత్వం వెంటనే స్పందించి వాటికీ పరిస్కారం చూపాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీల ప్రతీ సమస్యను తెలియజేసి, ప్రభుత్వం పై ఒత్తిడి చేసి సాధించుకొనేలా, లేదా సరికొత్త ప్రజా ప్రభుత్వంలో సముచితమైన నిర్ణయం తీసుకొని, చక్కని పరిష్కారం చూపడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం కార్వేటినగరం వెదురుకుప్పం మండలాలు చెందిన అంగన్వాడి కార్యకర్తలు రాణి సుగుణ ఉమా యువరాణి లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నగరభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి : స్మార్ట్ సిటీ ఎండి హరిత



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న స్మార్ట్ సిటీ, కమిషనర్ హరిత

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని స్మార్ట్ ఎం.డి, సిఈఓ, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. నగరంలో స్మార్ట్ సిటీ నిధులతో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల పనుల పురోగతిపై మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో ఎం.డి. సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాత మునిసిపల్ కార్పొరేషన్ స్థలంలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ భవన నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు తదితర నిర్మాణాలను అధికారులు నిత్యం పర్యవేక్షణ చేసి త్వరగా పూర్తి చేయాలని అన్నారు. తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన సోలార్ ప్రాజెక్ట్ లో పెండింగ్ పనులు త్వరగా చేయాలని అన్నారు. పలు ప్రాజెక్టుల్లో పెండింగ్ లో ఉన్న అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రైల్వేస్టేషన్ పార్శిల్ ఆఫీస్ ఎదురుగా నిర్మిస్తున్న మల్టిలెవల్ కార్ పార్కింగ్ పనులపై కూడా మరింత శ్రద్ధ తీసుకొని నిర్మాణదారులతో సమన్వయం చేసుకొని పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, స్మార్ట్ సిటీ జి.ఎం చంద్రమౌళి, ఎంఈ చంద్రశేఖర్, ఏయికామ్ సంస్థ ప్రతినిధి భాలాజి, ఏఏఓ రాజశేఖర్, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి ఇంటా.. సంక్షేమ పంట..!

**- సంక్షేమ సారథికే మరోసారి పట్టం కడతామన్న జనం - గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ ఆదరణ**

**చంద్రగిరి,మేజర్ న్యూస్:**
"రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వల్ల ప్రతి ఇంటా సంక్షేమ పంట పండింది.. కులం, మతం, ప్రాంతం, వర్గం పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా లబ్దిదారులను ఎంపిక చేసి ప్రతి కుటుంబానికి కనీసం 5 సంక్షేమ పథకాలకు తక్కువ లేకుండా అందించిన సంక్షేమ సారథిని మరోసారి గెలిపించుకునేందుకు సిద్దంగా ఉన్నామంటూ పల్లెజనం జగనన్న ప్రభుత్వం పట్ల సానుకూలత వ్యక్తం చేస్తున్నారు.

చంద్రగిరి మండలం ఎం.కొంగరవారిపల్లి పంచాయతీ పరిధిలో రెండవ రోజైన మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. ముందుగా కోదండ రామాపురం గ్రామంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ లబ్దిదారులకు జాబితాలను అందజేశారు. ఆ



తర్వాత ప్రతి ఇంటా లబ్దిదారులతో నేరుగా మాట్లాడి సంక్షేమ పథకాలపై అభిప్రాయం తెలుకోగా అత్యధిక శాతం మంది లబ్ధిదారులు ప్రభుత్వ సాయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతకు ముందు యువత గ్రామ శివార్లలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ఎదురేగి స్వాగతం పలికారు. స్థానిక మహిళలు తమ ఇంటి గుమ్మం ముందుకు వచ్చిన హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానిస్తూ తమ ఆనందాన్ని, కష్టాలను చెప్పుకున్నారు. ప్రతి ఇంటా కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు.

**రెండవ రోజూ తగ్గని ఆదరణ**

తెలుగుదేశం పార్టీకి కాస్త అనుకూలమని చెప్పుకునే ఎం.కొంగరవారి పల్లి పంచాయతీలో రెండవ రోజు కూడా ఎమ్మెల్యే చెవిరెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ ఆదరణ లభించింది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి జనం నుంచి అపూర్వ స్పందన రావడం, సమస్యలు పరిష్కారంపై ఎక్కడికక్కడ నిర్ణయాలు తీసుకునే విధంగా అధికారులకు సూచించారు . అనంతరం కనిపించిన వారందరినీ పలుకరిస్తూ తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేయగా తప్పకుండా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, ఎంపీడీఓ, తహశీల్దార్ లతో పాటు పలువురు మండల స్థాయి నేతలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను కొనసాగిస్తాం

**- ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు పిలుపు**



**కుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే దారుణంగా అర్ధరాత్రిలో అంగన్వాడి సెంటర్లు తాళాలు పగలగొట్టడాన్ని నిరసిస్తూ మంగళవారం కుప్పం ప్రాజెక్టులో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు,ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, యూనియన్ జిల్లా కార్యదర్శి షకీలాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదే పదే చర్చలు పేరుతో సమస్యలు పరిష్కారం చేయకుండా నానబెడుతున్నదని అనివార్య పరిస్థితిలో సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. సమ్మె సందర్భంగా సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఆలోచించకుండా దౌర్జన్యానికి దిగుతూ సమ్మెలో ఉంటున్న అంగన్వాడీలకు సంబంధం లేకుండా రాత్రుల్లో వెళ్లి సెంటర్ తాళాలు పగలకొట్టడం దుర్మార్గమని ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గతంలో అనేక పోరాటాలు సందర్భంగా ప్రభుత్వాలు అరెస్టులు చేయడం కేసులు పెట్టడం లాంటి పద్ధతిలో అణచివేయడం ప్రయత్నం చేశారు తప్ప దౌర్జన్యం చేయలేదని నేటి ప్రభుత్వం భౌతికంగా దాడులకు దిగడం దారుణం అన్నారు. ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే పోరాటాన్ని ఉధృతం చేస్తామని దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ముఖ్యమైన సమస్యలు వేతనాలు పెంచడం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ అమలు చేయడం లాంటి వాటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ దౌర్జన్య కాండను తీవ్రంగా ఖండింస్తున్నము అన్నారు. తప్పుడు పద్ధతుల్లో సమ్మెను భగ్నం చేయాలని చూస్తే అంగన్వాడీల విషయంలో అది సాధ్యం కాదని వాళ్ళ ఐక్యత వాళ్ళు పోరాటం రెట్టింపు అవుతుందని హెచ్చరించారు. మహిళా పక్షపాత అని చెప్పుకునే ప్రభుత్వం అంగన్వాడీలు మహిళలు లాగా కనపడడం లేదా అని ప్రశ్నించారు. అంగన్వాడీలు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని మీరు ఇచ్చిన హామీలే అమలు చేయమని అడుగుతుంటే దౌర్జన్యాలు చేయడం తగదన్నారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. గత ప్రభుత్వాలు కూడా ఇలా అణచివేయడానికి ప్రయత్నం చేస్తే ప్రభుత్వాన్ని కూల్చేసిన శక్తి అంగన్వాడీలకు ఉందని అలాంటి పరిస్థితి తెచ్చుకోవద్దని తెలిపారు. జిల్లాలోని అధికారులు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరైంది కాదు. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుంది తెలిపారు ఇప్పటికైనా అంగన్వాడి సమస్యలను పరిష్కారం చేసి దిశగా ఆలోచించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు లలిత, ప్రాజెక్టు నాయకులు సరళ,కస్తూరి, ప్రమీల లతో పాటు అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ అక్కచెల్లెమ్మలకు న్యాయం చేయండి

**-డిసిసి అధ్యక్షుడు భాస్కర్**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గత 8 రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల న్యాయమైన కోర్కెలు తీర్చడంలో వైఎస్ఆర్ సి పి ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ దుయ్యభట్టారు. చిత్తూరు జిల్లా కేంద్రంలోని ఐ. సి.డి.ఎస్. ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న నిరవదిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తరపున సంఘీభావం తెలుపుతూ గతంలో జరిగిన జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అంగన్వాడీ సిబ్బంది కి తాను అధికారంలోకి వస్తే మీ జీతాలు పెంచుతానని, మీ జీవితాలు మెరుగు పరుస్తానని హామీలు ఇచ్చి నేడు నాలుగున్నర సంవత్సరాలైనా పట్టించుకోక పోవడం దారుణమన్నారు. వారికి కనీస వేతనం 26 వేలు చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాడ్యువిటి వెంటనే ఇప్పించాలని పోటుగారి భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ విక్టోరియా, జీడీ నెల్లూరు కన్వీనర్ నారాయణ స్వామి, సమన్వయ కమిటీ సభ్యులు గోవర్ధనరెడ్డి, సుబ్బారాయులు, కన్నన్,కందుకూరి హుమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 8వ రోజు వంట వార్పుతో నిరసన తెలిపిన అంగన్వాడీలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:**
ఎనిమిదవ రోజు అంగన్వాడీలు పలమనేర్ ఐసిడిఎస్ కార్యాలయం ముందు మంగళవారం వంటావార్పుతో నిరసన కార్యక్రమం చేపట్టారు చేస్తున్న సమ్మె మంగళవారం తో ఎనిమిది రోజులు గడుస్తున్న సందర్భంగా ప్రభుత్వానికి బుద్ధి వచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. యూనియన్ నాయకులు ఓబుల్ రాజు, గిరిధర్ గుప్తా, శాంతి, సరస్వతి, పద్మమ్మ, చిలకమ్మా, లక్ష్మి, జానకి, డివి మునిరత్నం, మంజునాథ్ మాట్లాడుతూ ఎనిమిది రోజులు సమ్మె చేస్తున్నప్పటికీ అంగన్వాడి వాళ్ల విషయంలో ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడీలకు కనీసం వేతనం ఇరవై ఆరువేల రూపాయలు, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్ లక్షల రూపాయలు, వయోపరిమితి 50 సంవత్సరాలు, ఎఫ్ఆర్ రద్దు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ మంజూరు చేయాలని, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా అమలు పరచాలని, అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలకొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు, సమరశీల, అంగన్వాడి వర్కర్ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఏర్పేడు మండలంలో సిపాయి భరోసా



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:**
మండలంలోని ఇసుక తాగేలి గ్రామంలో చంగముని కుమారుడు లక్ష్మయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం ఇసుక తాగేది గ్రామానికి చేరుకుని వారి కుటుంబాన్ని ఓదార్చి సిపాయి భరోసా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రమ్మ, వైసిపి సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ కృష్ణవేణి, వైస్ సర్పంచ్ వనజాక్షి, బాలకృష్ణారెడ్డి,సుబ్రమణ్యం రెడ్డి, ముని రెడ్డి, మునిరత్నం, దామోదర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దొంగలున్నారు జాగ్రత్త



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:**
మండలంలో మంగళవారం వారపు సంతనిర్వహిస్తారు. వారపు సంతలో దొంగతనం చేయడానికి అనుకూలంగా ఉంటుందని భావించిన దొంగలు ఇదే అదునుగా తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు.దీనిపైన పోలీసులు ఎంతనిఘా పెట్టిననూ దొంగలు తమ నైపుణ్యం ప్రదర్శిస్తున్నారు.ప్రతి మంగళ వారము ఇద్దరు కానిస్టేబుళ్లను సంతలో డ్యూటీ వేస్తున్ననూ దొంగలు పోలీసుల కళ్ళుగప్పి చేతివాటం ప్రదర్శిస్తున్నారు.పోలీసులు మాత్రం ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

**అంగన్వాడి వర్కర్లకు అన్నదాన కార్యక్రమం చేపట్టిన సిఐటియు నాయకులు**



**పుత్తూరు, మేజర్ న్యూస్:**
అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె ఎనిమిదో రోజు సందర్భంగా పుత్తూరు తాసిల్దార్ కార్యాలయావరణంలో వంటావార్పు కార్యక్రమాన్ని సిఐటియు నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ అంగన్వాడీలకు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. అదేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదన్నారు. అంగన్వాడి సమ్మెకు లబ్ధిదారులు కూడా మద్దతు తెలియ జేస్తున్నారని అన్నారు. అంగన్వాడి వర్కర్ల పైన అధికారులు సచివాల సిబ్బంది వేధింపులు చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడి వర్కర్లు పిలిచి చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పుత్తూరు తాసిల్దార్ కార్యాలయానికి విచ్చేసిన తిరుపతి ఆర్ డి ఓ నిశాంత్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. అంగ న్వాడీ వర్కర్ల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు ముని కుమారి, విజయ కుమారి, ధనమ్మ, రాధా, గంగులమ్మ, హైమావతి, లక్ష్మి, అంబికా, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'చంద్రగిరి'లో

# "వైఎస్సార్ మెగా జాబ్ మేళా"

**- ఏర్పాట్లను పర్యవేక్షించిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**
**- ఉద్యోగ ఎంపికలు చేపట్టనున్న 33 మల్టీ నేషనల్ కంపెనీల ప్రతినిధులు**
**- 9 కమిటీల ఏర్పాటుతో నిరంతర పర్యవేక్షణ**
**- కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**
తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో మల్టీ నేషనల్ కంపెనీలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు "వైఎస్సార్ మెగా జాబ్ మేళా" నిర్వహిస్తున్నారు. ఈ నెల 20వ తేదీ బుధవారం చంద్రగిరి బాలుర ఉన్నత పాఠశాల వేదికగా ఈ జాబ్ మేళా జరుగుతుంది. మంగళవారం సాయంత్రం ఇక్కడ ఏర్పాట్లను తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యవేక్షించారు. ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచనల మేరకు నిరంతర పర్యవేక్షణకు 9 కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 33 మల్టీ నేషనల్ కంపెనీలు పాల్గొననున్నాయి. దాదాపు 3,500 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఈ క్రమంలో యువత అసంఖ్యాకంగా తరలివస్తారని అంచనా.. అందుకు అనుగుణంగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సీఎం జగనన్న పుట్టిన రోజు సందర్భంగా నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. జాబ్ మేళా కు విచ్చేసిన యువతీ యువకులను ఆహ్వానించడం, రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టేందుకు కమిటీ ఏర్పాటు చేశారు. అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ కమిటీ, విచ్చేసిన వారందరికీ తాగునీటి సదుపాయాల కల్పన, భోజన ఏర్పాటు ఫుడ్ కమిటీ వంటి తదితర ఏర్పాట్లకు కమిటీలను ఏర్పాటు చేశారు. పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా పాల్గొని సంపూర్ణ సహకారం అందించనున్నారు.ఇవీ కంపెనీలు...కున్ ఏరోస్పస్ ప్రైవేట్ లిమిటెడ్, అమర్ రాజా, అపోలో ఫార్మసీ, అపోలో హెూమ్ కేర్, ఎస్బిఐ పేమెంట్స్, డి మార్ట్, డిస్నీ ప్రో సొల్యూషన్స్, టెలి పెర్ఫార్మెన్స్, లాంకో, డైకిన్ ఎయిర్ కండిషనింగ్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, హావెల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మల్లాడి డ్రగ్స్ ఫార్మసీ, నవభారత్ ఫెర్టిలైజర్స్, కార్బన్, ఎవర్ గ్రీన్ సెక్యూరిటీ సర్వీసెస్, శ్రీరామ చిట్స్ తదితర కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొననున్నాయి.

# ఘనంగా ముగిసిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్






**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలోరాష్ట్ర ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలోరెండు రోజులపాటు జరిగిన రీజినల్ లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ బుధవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో ఎస్వీడబ్ల్యు పాలిటెక్నిక్ విద్యార్థినులు డిస్కస్ త్రో లో మొదటి, రెండో స్థానాలు, షాట్పుట్ లో మూడో స్థానం సాధించారు. వాలీబాల్ లో విజేతలుగా, చెస్‌లో విజేతలుగా నిలిచారు. పోటీలలో గెలుపొందిన వారికి జనవరి 4 5వ తేదీల్లో అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. అలాగే షాట్ పుట్ లో శ్రీవిద్యానికేతన్ విద్యార్థులు విజయం,పలమనేరు ప్రభుత్వ పాలిటెక్నిక్‌విద్యార్థినులు వాలీబాల్ రన్నర్స్ గా నిలిచారు. ఈ కార్యక్ర మంలో ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ మహమ్మద్ హుస్సేన్, టీటీడీ విద్యాశాఖాధికారి డా.ఎం.భాస్కర్ రెడ్డి, ఎస్వీయు రీజియన్ ఆర్జేడీ డా.నిర్మల్ కుమార్ ప్రియ, కళాశాల ప్రిన్సిపాల్ డా.అసుంత పలు టీటీడీ విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు, 10 పాలిటెక్నిక్ కళాశాల నుండి విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# తుది ఓటర్ల జాబితా తయారీకి సహకరించండి

**- ఓటర్ నమోదు అధికారి హరిత**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
తుది ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అధికారులకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత పిలుపునిచ్చారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓటర్ల తుది జాబితా వచ్చే నెల 5న వస్తుందని, ఇప్పటి వరకు డ్రాఫ్ట్ రోల్ పై అందిన ఫిర్యాదులు, ఆర్జీలను ఈ నెల 26 నాటికీ పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. అర్జీలు పెండింగ్ ఉన్న బి ఎల్ ఓ వారిగా సమీక్షించి ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేసేలా చూడాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు తుది ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు తమవంతుగా సహకరించాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశాల్లో అందించిన ఫిర్యాదులు, అర్జీలను క్రమ పద్ధతిలో రికార్డ్ చేసి, క్షేత్ర స్థాయిలో బిఎల్‌ఓ లు పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఈ డి టి జీవన్, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి



**రొంపిచర్ల, మేజర్ న్యూస్:**

విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని ఎం ఈఓలు ఇందిరా, శ్రీనివాసులు అన్నారు. మంగళవారం బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి సైన్స్ విజ్ఞాన మేళా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. సైన్స్ పై అవగాహన పెంచుకుంటే విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకొని వెళుతుంద న్నారు. సైన్స్ ద్వారానే చంద్రుడు పై మానవుడు కాలు మోప గలి గాడని తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన నమూనా లు, సైన్స్ ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థు లందరూ సైన్స్ ద్వారా అభివృద్ధి చెందాలన్నారు. దీనిని దృష్టిలో వుంచుకొని విద్యా ర్థులు కష్టపడి చదవాలన్నారు. అనంతరం సైన్స్ విజ్ఞాన మేళాలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. గానుగచింత, పెద్ద మల్లెల, రొంపిచెర్ల బాలుర, బాలికల, ఉర్దూ, బొమ్మయ్యగారి పల్లె, ఆదర్శ పాఠశాల , కేజీబీవీ, పాఠశాలల విద్యార్థులు సైన్స్ విజ్ఞాన మేళాలో పాల్గొన్నారు.

## ఎపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

**- చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్ర రెడ్డి**

**బంగారుపాళ్యం, మేజర్న్యూస్:**







బంగారుపాల్యం మండల కేంద్రంలోని తుంబ కుప్పం సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలేరు రామచంద్రా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలేరు రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వం లో అభివృద్ధి కార్యక్రమాలను స్థానికంగా ఉన్న నేతలు, వాలంటీర్లు, గృహ సారథులు ప్రతి ఒక్కరూ ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని, ప్రతి ఒక్క ఇంటి వారు ఎంత లబ్ధి పొందారు అనే విషయాన్ని గతంలో గడప గడప కార్యక్రమంలో వివరించడం జరిగిందని తెలిపారు. ఎంపీపీ అమరావతి మాట్లాడుతూ, గడచిన నాలుగున్నర సంవత్సరంలో ప్రభు త్వం చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గతంలో ఏ ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదని ఆమె తెలిపారు. తుంబ కుప్పం లోని జగనన్న కాలనీకి మరో రెండు ఎకరాల స్థలం కేటాయించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఎంపీపీ అమరావతి తెలిపారు. మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి మాట్లాడుతూ, జగనన్నే మనకు ఎందుకు కావాలనే అంశాన్ని కూడా ప్రజల్లో తీసుకెళ్లాలని అభివృద్ధి కార్యక్రమాల పట్ల వారికి అవగాహన కల్పించాలని ఇందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన తెలియజేశారు. రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల కోసం, మరిన్ని పథకాలు తీసుకొస్తున్నట్లు, అదేవిధంగా డ్వాక్రా మహిళలకు కూడా తొందరలోనే 0 వడ్డీ డబ్బులను కూడా బ్యాంకుల్లో తిరిగి వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు మంజునాథ్ , అరుణామలై రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో మరింత అభివృద్ధి దిశగా పయనిస్తున్నట్లు వారు తెలియజేశారు. తుంబ కుప్పం గ్రామ సచివాలయ పరిధిలో నాలుగున్నర సంవత్సర కాలంలో అభివృద్ధి దిశగా 32 కోట్ల 50 లక్షలు పైగా అభివృద్ధి జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి లీలావతి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, నలగాంపల్లి ప్రభు నాయుడు, రైతు నాయకుడు సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, మదన్మోహన్, ఈ ఓ ఆర్ డి దుర్గాప్రసాద్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ లక్ష్మణ్ కుమార్, విఆర్ఓ ప్రకాష్,, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు

## మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**శాంతిపురం మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో గత 8 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల న్యాయమైన కోర్కెలు తీర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కేశవరాజు అన్నారు. మండల సచివాలయం వద్ద అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తరపున సంఘీభావం తెలుపుతూ గతంలో జరిగిన జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అంగన్వాడీ సిబ్బంది కి తాను అధికారంలోకి వస్తే మీ జీతాలు పెంచుతానని, మీ జీవితాలు మెరుగు పరుస్తానని హామీలు ఇచ్చి నేడు నాలుగున్నర సంవత్సరాలైనా పట్టించుకోక పోవడం దారుణమన్నారు. వారికి కనీస వేతనం 26 వేలు చెల్లించాలని గ్రాడ్యువిటి వెంటనే ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో ఓబీసీ నియోజకవర్గ అధ్యక్షుడు మురుగన్, గోవిందు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా పిఐ డే వేడుకలు



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ అప్లైడ్ మ్యాథమెటిక్స్ లో ఘనంగా వేడుకలను జరుపుకు న్నారు. ఈ కార్యక్రమానికి కోట్యం సిఎంఎస్ కళాశాల గణితశాస్త్ర పరిశోధనా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్.ఎ.కృష్ణమూర్తి ముఖ్యఅతిథి హాజరై పిఐ డే ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఒక సాధారణ విద్యార్థి కేవలం కష్టపడితేనే అసాధారణమైన పనులు చేయగలడని ఆయన విద్యార్థులను చైతన్యపరిచారు. రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వంటి ప్రసిద్ధ వ్యక్తుల జీవితాలను ఉటంకిస్తూ ఒక సాధారణ విద్యార్థి కేవలం కష్టపడి నిబద్ధతతో అసాధారణమైన పనులను చేయగల డని విద్యార్థులకు వివరించారు. అతను కాలిక్యులస్, ప్రాబబిలిటీ భావనలను చర్చించాడు. గణిత శాస్త్రానికి సంబంధించిన ప్రాథమి క అంశాలను క్షుణ్ణంగా నేర్చుకుని, పాఠశాల విద్యార్థులకు గణిత నైపుణ్యాలను నేర్పించడం ద్వారా సమాజానికి సహాయపడాలని ప్రొఫెసర్ విద్యార్థులను ప్రోత్సహించారు. విభాగాధిపతి డా.సి.వెం కట లక్ష్మి, సహాయ ఆచార్యులు డా.ఎం.శివపార్వతి, ఇతర అధ్యాపకులు డా.బి.విశాలి, డా.కె.మంజుల, డా.పి.డి.సెల్వి, డా.ఎ.శోబ, ఆ విభాగ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈవియంల పట్ల ప్రజలకు అవగాహన




**తిరుపతి కార్పొరేషన్, మేజర్న్యూస్:**

రానున్న ఎన్నికల్లో ఈవియం, వివిప్యాట్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. ఈవియం, వివిప్యాట్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించేం దుకు ప్రత్యేకంగా సిద్దం చేసిన ఈ వి యం ప్రదర్శన వాహనాన్ని మంగళవారం కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓటింగ్ ప్రక్రియలో మూడు మెషిన్లు ప్రథమంగా ఉంటాయని, మొదటిది ఈవీఎం అనగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్, ఎంత మంది అభ్యర్థులు పోటీ చేయుచున్నారు. వాళ్ళ ఎన్నికల గుర్తులుతో వరుస సంఖ్యలో ఒకటి నుంచి 16 వరకు ఉంటాయని, రెండవది వివిప్యాట్ అనగా ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయిల్, దీని ద్వారా ప్రజలు వారు ఎవరికి ఓటు వేశారో డిస్ప్లే లో చూసుకోవ డమే కాకుండా పేపర్ ద్వారా కూడా వారు ఎవరికి ఓటు వేసారో వీవీపీఏటీ లోపల భద్రంగా ఉంటాయని, ఆ పేపర్లు తర్వాత ఆడిట్ లో లెక్కించటం జరుగుతుందని, మూడవది కంట్రోల్ యూనిట్ ప్రజలు వేసే ప్రతి ఒక్క ఓటు కంట్రోల్ యూనిట్ లో నమోదు అవ్వడమే కాకుండా వాళ్ళు ఓటు వేసిన తర్వాత బీప్ శబ్దం వస్తుందని, ఆ శబ్దం వచ్చాకే తదుపరి ఓటర్ ఓట్ వేయటానికి అవకాశం ఉంటుందని, ఎంతమంది ఓటు వేశారు కంట్రోల్ యూనిట్ ద్వారానే తెలుస్తుందన్నారు. నగరంలోని అన్ని ప్రదేశాలలో వ్యాన్ ద్వారా ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. అలాగే నగరంలోని అన్ని వార్డుల్లో సూపర్ వైజర్లతో ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బి.ఎల్. ఓ ల తో అవగాహన కల్పిస్తున్నామన్నారు. అలాగే ప్రతి రోజు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు అవగాహన కేంద్రం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళి శ్వర్ రెడ్డి, ఆర్.ఓ.సేతు మాదవ్, ఈడిటి జీవన్, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

### శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల, మేజర్న్యూస్:**

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇవాళ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. మంగళవారం ఉదయం ఆలయశుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు.. ఆలయంలోని ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుభ్రం చేశారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి వేసారు. శుద్ధి పూర్తి అయిన అనంతరం నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేసారు.

## విఎన్ఆర్ అధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు చీరలు పంపిణీకి రంగం సిద్ధం

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్**





జన నేత రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 21వ తేదీన నియోజక వర్గం లో ఏ పీ ఎస్ ఆర్ టీ సి వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి డ్వాక్రా మహిళ కుటుంబానికి పండగ వాతావరణం గుర్తొచ్చేలా నూతన వస్త్రాలను అందించనున్నట్లు విజయనంద రెడ్డి తెలిపారు. మంగళవారం నగరం లోని స్థానిక మురకంబట్టు సమీపం లో గల అయ్యప్ప గార్డెన్ నందు 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వి ఎన్ ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజున చిత్తూరు నియోజకవర్గం లోని ప్రతి డ్వాక్రా ఆడపడుచు ఇంట పండుగ కావాలనే ఆకాంక్షతో బృహత్తర కార్యక్రమాన్ని అమలుచేస్తున్నమని ఈ నెల 21వ తేదీన సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదినం , క్రిస్మస్, సంక్రాంతి సందర్భంగా 50 వేల మంది డ్వాక్రా మహిళలకు వారి భర్తలకు నూతన వస్త్రాలను స్థానిక అయప్ప గార్డెన్స్ నందు పంపిణీ చేయనున్నామని ఇందుకు సంబందించి పనులు మురకంబట్టు నందు గల సాయి కన్వేన్షన్ సెంటర్ లో గత 14 రోజులుగా నిరంతరం వంద మందికి పైగా సిబ్బంది పనిచేస్తున్నారని ప్రతి ఇంటిలోని ప్రతి వ్యక్తికి మేలు చేకూర్చాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంకల్పమే తనకు మార్గదర్శకం అని ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి తెలిపారు. పేదల కోసం తపించే సీఎం జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ 2024 ఎన్నికలలో ముఖ్యమంత్రిగా ఎన్నిక కావాలని ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, వైసీపీ ముఖ్య నాయకులు హాజరు కానున్నారని, ఈ కార్యక్రమాన్ని నియోజక వర్గ ప్రజలు విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

## తిరుపతిలో వికసిత భారతం ప్రారంభం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత భారతం కార్యక్రమం తిరుపతిలో ఘనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా మంగళవారం అన్నమయ్య కూడలి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడారు. గత పది ఏళ్లలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ వికసిత భారత్ పేరుతో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ సూపరిడెంట్ రవి నోడల్ ఆఫీసర్ గా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హయాంలో ఆంధ్రప్రదేశ్లో జరిగిన అభివృద్ధిని మోడీ ఇందులో వివరించారు.ఆయుష్మాన్ భారత్ లో భాగంగా ప్రజలకు వివిధ వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక ఆంధ్రప్రదేశ్ కు వేల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని గుర్తు చేశారు. మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్, రాష్ట్ర కార్యదర్శి ముని సుబ్రహ్మణ్యం, ఎంఆర్ పల్లి అధ్యక్షురాలు సవిత, నాయకులు జల్లి మధుసూదనరావు, నరేంద్ర రెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వేదవతి రాయల్, తూర్పు మండల ప్రధాన కార్యదర్శి తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, డాక్టర్ శ్రీహరి రావు, అసెంబ్లీ కన్వీనర్ అజయ్ కుమార్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చామంచి శ్రీనివాస్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నిర్మూలన సాధ్యమే

**: హెచ్.ఎం కేశవులు**



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** సరైన అవగాహన మరియు చైతన్యం కలిగిస్తే ఎయిడ్స్ వ్యాధిని సమూలంగా నిర్మూలించడం సుసాధ్య మని డి.ఎం.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు కేశవులు పేర్కొన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో ఎయిడ్స్ నిర్మూలన పై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. హెచ్.ఐ.వి ఎలా సంక్రమిస్తుందో జీవశాస్త్ర ఉపాధ్యాయులు రాములు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కొరకు ఆడియో,వీడియో క్లిప్ లను ప్రదర్శించారు. ఉదయం ప్రార్థనా సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ నిర్వహించారు.స్టాప్ ఎయిడ్స్ అంటూ ఆంగ్ల అక్షర క్రమాన్ని విద్యార్థులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి , మాలతి,సుమతి, సుబ్రమణ్యం రెడ్డి, వెంకటరమనయ్య,చిన్నయ్య చెట్టీ,రాములు, రంజిత్ కుమార్, దేశయ్య,ఆశ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా సీ.ఎం జగనన్న పాలన - దుర్గమ్మ



**కుప్పం,మేజర్ న్యూస్:** మహిళా సాధికారతే లక్ష్యంగా సీ.ఎం జగనన్న పాలన ఉందని ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గమ్మ పేర్కొన్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు నందు కుప్పం నియోజకవర్గ వైయస్ ఆర్ సీపీ ఇంచార్జ్, శాసన మండలి సభ్యులు కె.ఆర్.జె భరత్ సతీమణి శ్రీమతి దుర్గమ్మ "జగనన్నతో జనం – భరత్ అన్నతో మనం" కార్యక్రమం నిర్వహించి ప్రతి ఇంటికి వెళ్లి పసుపు, కుంకుమ అందించి భరత్ నీ ఆశీర్వదించమని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలకు అంబులెన్స్ వితరణ

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలకు ప్రముఖ వాణిజ్య కెనరా బ్యాంక్ అంబులెన్స్ ను ఉచితంగా వితరణ చేసింది. శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి బి.చంద్రశేఖర్ ప్రస్తుతం హైదరాబాద్ సర్కిల్ కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ గా పని చేస్తున్నారు. తన సహ విద్యార్థి ప్రస్తుత శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ జి.ప్రభాకర్ రెడ్డి వినతి మేరకు కెనరా బ్యాంక్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా రూ. 10 లక్షల విలువైన అధునాతన ఆంబులెన్స్ ను మంగళవారం కళాశాల అసోసియేట్ డాక్టర్ జి.ప్రభాకర్ రెడ్డికి అందజేశారు. తాను చదువుకున్న కళాశాలకు తన వంతు సాయంగా ఆంబులెన్స్ ను సామాజిక బాధ్యతా కార్యక్రమంలో భాగంగా అందివ్వడం ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో తన వంతు సహకారాన్ని అందిస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఇతర కార్యక్రమాలకు నేరుగా హాజరైన కళాశాల పూర్వ విద్యార్థి జి.చంద్రశేఖర్ విద్యార్థులతో, అధ్యాపకులతో ముఖా ముఖి నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ సహాయ జనరల్ మేనేజర్ నాగరాజు రావు, విద్యానగర్ బ్రాంచ్ మేనేజర్ సుధీర, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

### నగరపాలక సంస్థ కమిషనర్ హరిత



ఇంజనీరింగ్ అధికారులు, పి.ఈ.టి ల సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ హరిత

**తిరుపతి కార్పొరేషన్, మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26 నుంచి ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాల ఏర్పాట్లపై ఇంజినీరింగ్ అధికారులు, పి.ఈ.టి లతో మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న ఈ క్రీడోత్సావాల నిర్వహణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్లు పూర్తి అయ్యాయని, ఈ మేరకు ఆయా సచివాలయం పరిధిలో చేయాల్సిన ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. కాంపిటీటివ్ కేటగిరీలో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడాంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఇందులో భాగంగా తొలిదశలో పోటీల నిర్వహణకు మార్గదర్శకాలకు అనుగుణంగా జట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఆయా సచివాలయాల పరిధిలో మ్యాప్ అయిన క్రీడా మైదానాల్లో అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లాస్థాయి నుంచి సచివాలయాలకు క్రీడాసామగ్రి చేరిందన్నారు. ఆ క్రీడా సామగ్రిని ప్రత్యేక అధికారులకు పర్యవేక్షణలో అందజేయాలని సూచించారు. ఈ వివరాలను తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు మార్గనిర్దేశనం చేసి పోటీలను విజయవంతం చేసేందుకు కృషిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్ , వెంకట్రామి రెడ్డి, సూపరింటెండెంట్ రవి, ఎం.ఈ.ఓ, బాలాజీ, డి.ఈ.లు, పి.ఈ.టి లు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్ ను ఇతరత్రాలకు కేటాయించొద్దు

**- అద్దె మేమే చెల్లిస్తాం... క్యాంటిన్ కొరకు మాకే కేటాయించండి**

**- మున్సిపల్ కమిషనర్ కు విన్నవించిన టీడీపీ నేతలు**



**పలమనేరు మేజర్ న్యూస్** మున్సిపాలిటీకి ఆదాయం చేకూరాలనే పేరుతో పలమనేరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గత ప్రభుత్వం లో నిర్మించిన అన్న క్యాంటీన్ ను ఇతర వ్యాపార కార్యకలాపాలకు కేటాయించొద్దని పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. త్వరలో జరగనున్న మున్సిపల్ సమావేశానికి సంబంధించిన అజెండాలో 27వ అంశంగా అన్నా క్యాంటీన్ ను అద్దెకి చెల్లించే అంశాన్ని పొందుపరచడం పై స్పందించిన నాయకులు మంగళవారం కార్యాలయానికి చేరుకొని కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆర్.బి.సి. కుట్టి మరియు ప్రధాన కార్యదర్శి గిరిబాబులు మాట్లాడుతూ.... పేదలకు 5 రూపాయలకే పట్టెడన్నం పెట్టి ఆకలి తీర్చే సదుద్దేశంతో గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టాక క్యాంటీన్లను మూసివేసి పేదల నోటి కాడ కూడు లాగేసిందన్నారు. గత ఏడాదిగా మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ కమిటీ వద్ద రోడ్డుపై అన్న క్యాంటీన్ ను నిర్వహిస్తున్నామని, కాబట్టి ఇక్కడి పాత అన్నా క్యాంటీన్ ఇతరులకు కేటాయించకుండా తమకే క్యాంటీన్ నిర్వహణకు కేటాయిస్తే అద్దె చెల్లించేందుకు తాము సిద్ధమని నాయకులు కమిషనర్ కు తెలియజేశారు. మానవతా దృక్పథంతో ఈ అంశాన్ని చూడాలని వారు ఆయనకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు, మురళి, శ్రీధర్,హనీఫ్, సుధాకర్, సుబ్బనాగయ్య, వీరప్ప,లోకేష్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం,అబ్దుల్లా, సురేంద్ర, భాస్కర్,నదీమ్ లతో పాటు పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్ : 94416 65773
ఎస్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు
విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు,
నారాయణవనం, కెవిబి పురం

## డిగ్రీ కళాశాలలో గణిత అష్టావధాన కార్యక్రమం




సమావేశంలో మాట్లాడుతున్న అవధాని అరుణ శివప్రసాద్

**పుత్తూరు, మేజర్ న్యూస్:**

పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత అష్టావధాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మంగళవారం కళాశాలలో ఈనెల 22వ తేదీన జరగనున్న శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా ఈ అష్టావధాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు పట్టణానికి చెందిన అరుణ శివప్రసాద్ అవధాని గా వ్యవహరించారు ఈ సందర్భంగా విద్యార్థులకు గణితంలో పలు ప్రశ్నలకు నిమిషాల వ్యవధిలో పరిష్కారం చూపించారు ఈ కార్యక్రమంలో కసాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తు కోసం చంద్రబాబును సీఎం చేసుకోవాలి



కె. బి.ఆర్ పురం గ్రామంలో పర్యటిస్తున్న గంజి మాధవయ్య

**పుత్తూరు, మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో భావితరాల భవిష్యత్తు కోసం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సీఎంగా చేసుకుని మన జీవితాల్లో మార్పులు తీసుకొచ్చు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిత్తూరు జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య పేర్కొన్నారు. మంగళవారం పుత్తూరు మండలం రూరల్. కే.బి.ఆర్. పురం పంచాయతీలో నగరి నియోజకవర్గ ఇన్చార్జ్ గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆయన టిడిపి నాయకులతో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు టిడిపి మేనిఫెస్టో యొక్క కరపత్రాలను అందించారు అనంతరం గంజి మాధవయ్య మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఒక్క అవకాశం అంటూ పరిపాలనలోకి వచ్చిన ఆయన ప్రజల కష్టాలు తీర్చుకోపోగా మరింత దినస్థితికి దిగజార్చారని ఆరోపించారు రాష్ట్రంలో ప్రతి వస్తువుపై అధిక ధరలు మోపి సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డి. రవికుమార్, ప్రధాన కార్యదర్శి బాలాజీ, మాజీ అధ్యక్షులు మోహన్ రాజు, మహేష్, డి వెంకటేష్, మాజీ సర్పంచ్ డి సుబ్రమణ్యం, మునివేలు తదితరులు పాల్గొన్నారు.

### గంగవరంలో వైజ్ఞానిక ప్రదర్శన

**గంగవరం, మేజర్న్యూస్:**



గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం వైజ్ఞానిక ప్రదర్శనలో మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని మండల విద్యాశాఖ అధికారులు కె వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులుపేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు తమ తమ అభిరుచి, ఆలోచనలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలమనేరు దొడ్డిపల్లి ప్రధానోపాధ్యాయులు నేతాజీ, జన విజ్ఞాన వేదిక సభ్యులు యుగంధర్, గంగవరం గణిత ఉపాధ్యాయులు పాండు, నమూనాలు పరిశీలించి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే భాగస్వాములు

### - బిజెపి నేత కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:**

భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఫలాలను అర్హులైన పేదప్రజాలందరు సద్వినియోగం చేసుకోవాలని సంకల్ప లక్ష్యంతో నిర్వహించబడుతున్నదే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" కార్యక్రమం. శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి మండలంలో ఎగువ వీధి పంచాయతీ, తొండమనాడు పంచాయతీ, తొట్టంబేడు మండలంలో ఇలగనూరు పంచాయతీ, శేషమనాడు కంద్రిగ పంచాయతీలలో విస్తృతంగా వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమం అధికారకంగా వివిధ రకాలుగా లబ్ధిపొందిన వారితో సభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీజేపీ సెక్రటరీ, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే ప్రచారకార్యకర్తలని అర్హత ఉన్న ఏ ఒక్కరూ కేంద్ర ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో ఈ "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" కార్యక్రమాన్ని. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం మొత్తం మీద ప్రారంభించారని కోలా ఆనంద్ కుమార్ ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వివరించారు. ఒక పథకానికి 100 మంది లబ్ధిదారులుంటే 100 మందికి ఆ పథకం చేరాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా మోదీ గ్యారంటీ వ్యాన్ వాడవాడలా వస్తున్నదని కోలా ఆనంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సెక్రెటరీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, జిల్లా సెక్రెటరీ మరియు అసెంబ్లీ పార్టీ కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, సదరు కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్ ఎస్. వి. రమణ, మండల ఇంచార్జు కుప్ప ప్రసాద్, మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, కునాటి నాగరాజు, ఓబీసీమోర్చా జిల్లా సెక్రెటరీ పెద్దపాలెం రవి అచ్చారి, ప్రధాన కార్యదర్శిలు మోదుగుల నాగరాజు, కందాటి మునిరాజ, పోలి సత్యనారాయణ, ఈదూరు సురేష్, పగడాల ప్రతాప్, కలపాటి మోహన్, చొక్కాని రవిచంద్ర, టి. చెంగల్రాయులు రెడ్డి, పట్నం సుబ్రమణ్యం రెడ్డి, దొరబాబు, బీజేపీ సీనియర్ నేతలు కోట వెంకటేష్, సజ్జ హరీష్, తిరువిధుల రాజా నరసింహన్, కుప్పారెడ్డి, శేఖర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీలు శివ కుమార్, శ్రీనివాసులు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా ఏఐటీయూసీ నూతన కార్యవర్గం

### - అధ్యక్షులుగా ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె.రాధాకృష్ణ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ తిరుపతి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె.రాధాకృష్ణను ఎన్నుకున్నారు. ఈ మేరకు పరిశీలకులు నాగసుబ్బారెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.. నూతన సమితి ఏర్పాటు కోసం పరిశీలకులుగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగసుబ్బారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పి. మురళి వ్యవహరించారు. ఈ సందర్భంగా మహాసభ 61 మంది కౌన్సిల్ సభ్యులు, 17 మంది ఆఫీస్ బేరర్స్, ఇద్దరు ఆహ్వానితులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె.రాధాకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్.శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా పి.మురళి, సత్యనారాయణ, నాగరాజమ్మ, గోవిందస్వామి, చాముండేశ్వరి, చంద్రబాబు... సహాయ కార్యదర్శులుగా సిహెచ్ శివకుమార్, యన్ డి రవి, ఎన్.శివ, వైయస్ మణి, నాగేంద్ర ,జాన్, ఉదయ్ కుమార్, కోశాధికారిగా –కేవై రాజా...ఆహ్వానితులుగా ధన్వంత కుమార్, మెడికల్ యూనియన్ నుంచి ఒకరు ఆఫీస్ బేరర్స్ గా ఎన్నుకున్నారు. అలాగే మరో 44 మందిని వివిధ కార్మిక రంగాలు, నియోజకవర్గంలు నుంచి కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## యువగళంతో నవ శకం ప్రారంభం

### - జిజేయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్మోహన్



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**

తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ బాబు యువగళం పాద యాత్రతో తెలుగుదేశం పార్టీలో నవ శకం ప్రారంభం అయ్యిందని జి జే యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సమస్యల పట్ల నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ పోరాటం చేస్తున్నారన్నారు ఇందులో భాగంగా యువగలం ముగింపు విజయోత్సవ సభకు సుమారు పది లక్షల మంది హాజరుకానున్నట్లు వెల్లడించారు. . యువ నాయకుడు నారా లోకేష్ యువగలం పాదయాత్రలో ఎన్నో సమస్యలను ప్రజల వివరించారని వాటిని అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తారని తెలిపారు. రాబోయే 2024 ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ,క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పీటర్, భారీ ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## చేసిన అభివృద్ధిని చూసి జగనన్నను ఆదరించండి : ఎమ్మెల్యే భూమన


**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

తిరుపతి లో చేసిన అభివృద్ధి చేస్తున్న పనులను చూసి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఆదరించాలని ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ కు మళ్లీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా నగర పరిధిలోని 24, 48 వ డివిజన్లలో మంగళవారం జరిగిన సభల్లో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి పాల్గొని మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నకే ఓట్లు వేసి మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. ప్రజలకు అనేక మంచి పనులు చేసిన కారణంగా మనకు మళ్లీ జగనన్నే కావాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, అటవీశాఖ అభివృద్ధి డైరెక్టర్ నైనార్ శ్రీనివాసులు, వైసిపి లీగల్ సెల్ నాయకులు, తిరుపతి నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది ఐ.సి.ఎస్.రెడ్డి, కార్పొరేటర్ అన్నా సంధ్యా యాదవ్, పార్టీ నాయకులు తలారీ రాజేంద్ర, బాలిశెట్టి కిశోర్, పడమటి కుమార్, దేవానంద్, టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్, జీవకోన సురేంద్రనాథ్ రెడ్డి, రఫీ హింధూస్తాని, సునీల్ యాదవ్ పాల్గొన్నారు.

## దళితుల భూముల కబ్జాలపై చర్యలు తీసుకోండి

### జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద బాధితులు ధర్నా

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**



దళితుల భూములు కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దళిత సంఘం నాయకులు చింతమాకుల రెడ్డప్ప డిమాండ్ చేశారు. దళిత భూములు కబ్జాపై మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద బాధితులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చెన్నాయిగుంట గ్రామ లెక్కదాఖలా సర్వే నెం. 229లో 1983వ సం?లో ప్రభత్వము దళితులకు కేటాయించి వారి ఆధీనంలో ఉన్న భూములను ఎమ్మెల్యే చెప్పారని వారి అనుచరులు కబ్జాకు పాల్పడ్డారన్నారు. దీనిపై తిరుచానూరు పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు చేసిన ఇప్పటివరకు వారిని అరెస్టు చేయకపోవడం దళితులపై నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు అండదండలతో ఈ విధంగా కబ్జాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. దీనిపై అర్బన్ తహసీల్దారు 145 సెక్షన్ సి.ఆర్.పి.సి. విధించినా కూడా స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి చెప్పారని తహసీల్దారు తన నిస్సహాయతను ప్రకటించారన్నారు.